## అర్హులందరికీ బియ్యం సరఫరా చేయాలి



రేషన్ డీలర్లతో మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, నవంబర్ 1: అర్హులందరికీ బియ్యం పంపిణీ చేసే విధంగా డీలర్లు సమయపాలన పాటించాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార భద్రతలో భాగంగా పేదల కడుపు నింపేందుకు గాను ప్రభుత్వం రేషన్ షాప్‌ల ద్వారా బియ్యం సరఫరా చేస్తున్నదన్నారు. అర్హులందరూ బియ్యం అందుకునే విధంగా లబ్ధిదారులకు రేషన్ డీలర్లు సహకరించాలన్నారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, ఆ తరువాత సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు విధిగా రేషన్ షాప్‌లు తెరచి ఉంచాలని ఆదేశించారు. ప్రతి నెల 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు చౌకధర దుకాణాలు తెరచి ఉండాలని తెలిపారు.

## ఓటు హక్కు పొందడం ఓ గొప్ప వరం



ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, నవంబర్ 1: ఓటు హక్కు పొందడం రాజ్యాంగం కల్పించిన ఓ గొప్ప వరంగా తహసీల్దార్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటరు నమోదుపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకొని ఓటు హక్కును తప్పకుండా పొందాలని తెలిపారు. ఓటు హక్కుతో మన భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడిని, ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృధంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సదర్ సమ్మేళనం..



కులకచర్ల, నవంబర్ 1 : మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. దున్నపోతుల విన్యాసాలతో ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, యాదవ సంఘం కమిటీ సభ్యులు నరేంద్రయాదవ్, నర్సింహులు యాదవ్, హన్మంతుయాదవ్, రమేశ్‌యాదవ్, వెంకటయ్య యాదవ్, జింకల యాదయ్య యాదవ్, రాముయాదవ్ పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ పాల్గొన్నారు. వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో సదర్ ఉత్సవాలను తిలకించారు. అంతకుముందు యాదవ సంస్కృతి వారి జీవన విధానాల గురించి పలువురు ప్రసంగంలో వివరించారు.

## 108 ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రోగ్రామ్ అధికారులు

కులకచర్ల, నవంబర్ 1 : కులకచర్ల మండల కేంద్రంలో ఉన్న 108ను జిల్లా అధికారులు ఈఎంఈ మహేశ్, పీఎం శ్రీకాంత్‌లు అకస్మికంగా తనిఖీ చేశారు. 108లో అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. 108 రిజిష్టర్‌ను పరిశీలించారు. ప్రజలకు సేవలు ఏవిదంగా అందిస్తున్నారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీ నరేశ్, ఫైలెట్ నారాయణ పాల్గొన్నారు.

# తాండూరులో డ్రోన్ సర్వే

- సర్వేను పర్యవేక్షించిన ఉన్నతాధికారులు
- మారనున్న తాండూరు రూపురేఖలు

తాండూరు, నవంబర్ 1: తాండూరు మున్సిపల్ స్వరూపం మార్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం తాండూరు మున్సిపల్‌లో డ్రోన్‌తో డిజిటల్ సర్వే ప్రక్రియను ప్రారంభించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు 25 సంవ్సరాలకు సరిపడ వసతులను కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కమిషనర్ విక్రం సింహారెడ్డి తెలిపారు. అందుకు మాస్టర్ ప్లాన్ అమలు కోసం సర్వే ఆఫ్ ఇండియా, డీటీసీపీ అధికారుల పర్యవేక్షణలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మున్సిపల్ పరిధిలో డిజిటల్ సర్వే కొనసాగుతున్నదన్నారు. ఆరు నెలల్లో ప్రక్రియను పూర్తవుతుందన్నారు. మాస్టర్ ప్లాన్ అయ్యాక తాండూరు రూపురేఖలు మారడంతో మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు



డ్రోన్ సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కమిషనర్ విక్రంసింహారెడ్డి

## వీధికుక్కల బెడద నుంచి రక్షించాలి



మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యకు వినతిపత్రం అందజేస్తున్న సల్మాన్

పరిగి, నవంబర్ 1: పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ఎన్‌టీఆర్ కాలనీలో వీధికుక్కల బెడద అధికంగా ఉందని, వీధి కుక్కలను నియంత్రించి కాలనీవాసులను కాపాడాలని యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సల్మాన్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పరిగి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు. అర్ధరాత్రి సమయాలలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ అరుస్తూ చిన్న పిల్లలు, కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని తెలిపారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

మర్పల్లి, నవంబర్ 1: ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్లాపూర్‌లో శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్లాపూర్ గ్రామానికి చెందిన దిగ్వాల్ వీరేశం గురువారం అల్లాపూర్ గ్రామంలో తన నాన్నమ్మ మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. అంత్యక్రియలు పూర్తి చేసుకుని అందరూ కొత్లాపూర్ వచ్చారు.. కానీ వీరేశం సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో అల్లాపూర్ లో ఉన్న బంధువులకు అడిగి తెలుసు కున్నారు.. అక్కడ కూడా లేక పోవడంతో చుట్టు పక్కల వెతుకగా కొత్లాపూర్, అల్లా పూర్ మధ్యలో ఉన్న బావి వద్ద బట్టలు, చెప్పులు, సెల్‌ఫోన్ కనిపించాయి.. శుక్ర వారం నీళ్ల మోటర్ల సాయంతో బావిలోని నీళ్లను తోడివేయగా వీరేశం మృతదేహం కనిపించింది. వీరేశం తండ్రి రాచయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు.

## కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



మదన్‌పల్లిలో సర్వేను పర్యవేక్షిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, నవంబర్ 1: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు. శుక్రవారం సర్వేను వికారాబాద్ మండలం మదనపల్లిలో ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు గ్రామాల్లో సర్వే నిమిత్తం వెళ్లినప్పుడు ఇంటి యజమాని నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు. యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని సమాచారాన్ని క్రోడీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వినయ్ కుమార్, సర్వే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### అందరూ అందుబాటులో ఉండాలి

బంట్వారం, నవంబర్ 1 : గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి డాటాను సేకరించాలని ఎంపీడీవో రాములు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేపై ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అంగన్‌వాడి సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు వివరాలను సేకరించాలన్నారు. ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. నేటి నుంచి మూడు రోజులు తప్పక తమకు కేటాయించిన ఇండ్లకు వెళ్లి కుటుంబాల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో నాగరాజ్, ఎంపీఎం దేవయ్య, ఏపీవో సుధాకర్ పాల్గొన్నారు.

## భావి తరాలకు ఆదర్శం భవిష్య



తాండూరు, నవంబర్1: ఆత్మ విశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఓ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన యువతి నిరూపించింది. లక్ష్యం ఉంటే విజయం వరిస్తుందని భవిష్యారెడ్డి నిరూపించింది. తాండూరు పట్టణం మల్‌రెడ్డి పల్లికి చెందిన రైతు కరుణాకర్ రెడ్డి. కూతురు అభిరుచి మేరకు క్రికెట్‌లో లెజెండరీ క్రికెట్ అకాడమీలో కోచ్‌లు సాహిల్, సోహెల్‌ల వద్ద శిక్షణ ఇప్పించాడు. 12 ఏండ్ల వయస్సులో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో బీసీసీఐ గర్ల్స్ అండర్ 15 రాష్ట్ర జట్టుకు అర్హత సాధించింది. వికారాబాద్ జిల్లా నుంచి అతి పిన్న వయ స్సులో ఈ అర్హత సాధించిన భవిష్యారెడ్డిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తుంది.

## మోసపూరిత ప్రకటనలతో జాగ్రత్త : ఎస్ఐ

కులకచర్ల, నవంబర్ 1: మోసపూరిత ప్రకటనలు, మాయామాటలతో కొందరు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారి మాటలను పట్టించుకోవద్దని కులకచర్ల ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి తెలిపారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే వారి వివరాలను తమకు ఇవ్వాలని, లేదా ఫిర్యాదు చేయాలన్నారు. మోసపూరితంగా ఇబ్బందులకు గురిచేసేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా కొరియర్‌లో మీపేరిట నిషేధిత పదార్థాలైన డ్రగ్స్ లాంటివి ఉన్నాయని, క్రైమ్ బ్రాంచ్ వాళ్లు మీకు ఫోన్ చేస్తారని, మీకు అరెస్టు వారెంట్ జారీ అయ్యిందని లెటర్లు పెడుతారని వాటిని చూసి ఎవ్వరు భయపడవద్దని తెలిపారు.

## ప్రజాపాలన అంటే.. రైతుల భూములు లాక్కోడమా !

### ఫార్మాబాధితులకు అండగా ఉంటాం



ఫార్మా భూ బాధిత రైతులతో మాట్లాడుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

కొడంగల్, నవంబర్ 1: ఫార్మా కంపెనీల పేరుతో పేద రైతుల భూములు లాక్కోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, దీన్ని వెంటనే విరమించుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు దాస్ రాంనాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం దుద్యాల మండలంలోని రోటిబండతండా రైతులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన అంటే రైతుల కడుపు కొట్టడమేనా అని ప్రశ్నించారు. కాలుష్యాన్ని అంటగట్టే కంపెనీలకు సెంటు భూమిని కూడా ఇచ్చేది లేదని, రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అదేవిధంగా బీఎంపీ జిల్లా అధ్యక్షుడు గట్యానాయక్ మాట్లాడుతూ పేద గిరిజన రైతుల నోటికాడి ముద్దను లాక్కోవడం చాలా బాధకరమని, ఇది ప్రజాపాలన కాదని, ప్రజలను భక్షించే పాలనగా ఉందని ఎద్దేవా చేశారు. ఫార్మా ఏర్పాటును తీవ్రంగా ఖండిస్తున్నామని, దౌర్జన్యంగా భూములు లాక్కోవాలని చూస్తే సహించేంది లేదని రైతు పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అదేవిధంగా లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్‌నాయక్ మాట్లాడుతూ సీఎం సొంత నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి కానీ కాలుష్యాన్ని నింపడం బాధకరం అన్నారు. కార్యక్రమంలో జాతీయ ముస్లిం మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ఫైమోద్దిన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శాంతిదాస్ రాంనాయక్‌తో పాటు రాథోడ్ సూర్యనాయక్, అరుణ్‌నాయక్, రాజూనాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## డైట్, కాస్మోటిక్ చార్జిల పెంపుపై హర్షం



కొడంగల్, నవంబర్ 1: రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జిల పెంపుపై మహాత్మా జ్యోతీబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక కళాశాల, పాఠశాలలోని విద్యార్థులు సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం డైట్ చార్జీలను 30శాతం, కాస్మోటిక్ చార్జీలను 40శాతం పెంచి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి సంబురాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో ఏంజేపీ పాఠశాల, కళాశాల, దౌల్తాబాద్ పాఠశాల(బాలుర), విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



కొడంగల్, నవంబరు 1: మండలంలోని చిన్ననంది గ్రామానికి చెందిన అంజిలమ్మ వైద్యం కోసం రూ.54వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరుకాగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ శుక్రవారం ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మల్లేశ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చీకటిని పారద్రోలి వెలుగులు విరజిమ్ముతూ..

న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ: దీపావళి పండుగను గురువారం వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వికారాబాద్‌లో రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సహాయకులతో కలిసి బాణాసంచా కాల్చారు. పరిగి పట్టణంలోని పలు వ్యాపార కేంద్రాల్లో జరిగిన లక్ష్మీపూజల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. పరిగి పట్టణంలోని తమ నివాసంలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, తల్లి గిరిజాదేవి, సతీమణి ప్రతిమా రెడ్డి, కుటుంబసభ్యులందరితో తమ కుటుంబసభ్యులతో కలిసి దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చారు.


తాండూరు పట్టణంలో నిర్వహించిన పలు దీపావళి వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, ఆర్‌బీఎల్ సీఈవో శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్‌పాల్గొన్నారు. మర్పల్లి మండలం పట్లూర్ గ్రామానికి అనుబంధ గ్రామమైన పట్లూర్ తండాలో తండా వాసులు ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్, తుల్జా భవాని మాతకు ప్రత్యేక పూజలు చేశారు.




పరిగి: కుటుంబసభ్యులతో కలిసి బాణాసంచా కాలుస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



వికారాబాద్: కుటుంబ సభ్యులతో కలిసి బాణాసంచా కాలుస్తున్న స్పీకర్



కొడంగల్: లక్ష్మీపూజల్లో పాల్గొన్న రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి



తాండూరు: దీపావళి లక్ష్మీపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, నేతలు




మర్పల్లి : పట్లూర్ తండాలో దీపావళి వేడుకలో తండా వాసులు



పెద్దేముల్ : దీపావళి పండుగను పురస్కరించుకొని మేరా పండుగలో భాగంగా పంట పొలాల నుంచి వివిధ రకాల పువ్వులను సాముహికంగా తీసుకురావడానికి అటవీప్రాంతానికి వచ్చిన గిరిజన యువతులు

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



కులకచర్ల, నవంబర్ 1: పేదలకు వరంలా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతున్నదని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో కమ్మరి పార్వతమ్మకు రూ.12వేలు, పీరంపల్లి బోట్యానాయక్‌తండాకు చెందిన విస్తావత్ రమేశ్‌నాయక్‌కు రూ.15వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, యువజన నాయకులు కుమ్మరి స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చట్టాలు, హక్కులపై అవగాహన



దోమ, అక్టోబర్ 1: విద్యార్థులు చట్టాలు, సైబర్‌క్రైమ్, కమ్యూనిటీ పోలిసింగ్‌పై అవగాహన కలిగి ఉండాలని పరిగి డివిజన్ షీ టీం ఇన్‌చార్జీ నర్సింహులు, ఎంఈవో వెంకట్ అన్నారు. మండల పరిధిలోని బొంపల్లి పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మానవ హక్కుల పరి రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, 100 డయల్, గంజాయి నిర్మూలన, సైబర్ క్రైమ్‌పై కళాబృంధం వారు ఆటపాటలతో అవగహన కల్పించారు. విద్యార్థులు ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట్, కళాబృందం ఇన్‌చార్జి అశోక్, ఉపాధ్యాయులు, షీటీం సభ్యులు మనీషా, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT JUDGE, VIKARABAD DISTRICT AT VIKARABAD.
A.S.No. 23 of 2019
IN
O.S.No. 100 of 2017

BETWEEN:
Smt. Neeli Eshwaramma @ Rukkamma & Others. ...Appellants.
AND
Smt. Neeli Mallamma died per Lrs. Appellant No. 1 & 2 and the Respondent No. 2 & 3. & Others. ...Respondents.

To,
I.B.Developers Rep. by its Isanaka Masthan Reddy, S/o. Isnaka Krishna Reddy, aged about 55 years, Occu; Business, R/o., Flat No. 201, Megna Lakeview Apartments, Khanammet, Sharilingampally, R.R.Dist. Respondent No.5.

**NOTICE**

The Appellants have filed the above Appeal against the Judgement and Decree passed by the Junior Civil Judge Vikarabad District, Vikarabad in O.S.No. 100/2017 dated: 12.07.2019 before the Hon'ble Court. The above Appeal is posted to your appearance on 8-11-2024. as such you have to appear in person or through advocate on 8-11-2024 at 10:30 AM, before the above Hon'ble Court, otherwise the matter will be decided as per the law.

"By Court Order"
Sd/- **G.LAVA KUMAR**
Advocate
COUNSEL FOR PLAINTIFFS.

